అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

తల్లి పేరిట ఒక మొక్కను నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం

- సిఆర్ఐటి కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్

మొక్కలు నాటుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రమాణం మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి నేతలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు అమ్మపేరుతో మొక్కను నాటి పర్యవరణాన్ని పరిరక్షిద్దామని తద్వారా మొక్కలో తల్లిని చూసుకునే అవకాశం ఏర్పడుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు నమో వనం అమ్మ పేరుతో ఒక మొక్కను నాటుదాం కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి ఆధ్వర్యంలో సిఆర్ఐటి కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జనతాపార్టీ కేవలం రాజకీయ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిషా ్కరానికే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో సైతం చురుకుగా పాల్గొనాలని విశ్వసించే పార్టీ అన్నారు. పర్యవరణ పరిరక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొక్కల పెంపకం ఎంత ముఖ్యమో పేర్కొంటూ దేశంలోని 140 కోట్ల భారతీయులందరూ తమ తల్లిపేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారన్నారు. చెట్లు పర్యవరణ సమతుల్యానికి జీవ వైవిధ ్య రక్షణకు ఎంతో దోహద పడుతాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలనని సూచించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు, హరిత వాతావరణాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

జాతి గర్వించ దగ్గ మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా

దేశం గర్వించ దగ్గ మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అని మంత్రి సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. కవి కోకిల గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షత ఒక ప్రైవేట్ హోటల్లఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మ ంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. గుర్రం జాషువా అన్ని మతాలకు సంబంధించిన పుస్తకాలను రాయడమే కాకుండా దేశ భక్తిని పెంపొందించే విధంగా వారి కవిత్వాలు ఉన్నాయన్నారు. కేవలం జయంతి, వర్ధంతిరోజే కాకుండా ప్రతి రోజు వారి కవిత్వాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గుంటూరులో దేశ విభజనకు కొన్ని వేల మంది ప్రాణాలు బలికొన్న జిన్న పేరుతో ఉన్న జిన్న టవర్‌ను పేరును తొలగించి గుంటూరు జిల్లాకు చెందిన గుర్రం జాషువా పేరును ఆ ప్రాంతానికి పెట్టాలని ఇదే అంశంపై ముఖ్యమంత్రిని కూడా తాను కలుస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ వస్తువులనే వాడతామంటూ నేతలతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణం చేయించారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోకరెడ్డితోపాటు పలువురు సీనియర్ నేతలు, నాయకులు పాల్గొన్నారు.

మరో పొలికేకతో ఆందోళనకు సిద్ధమవుతున్న ఆర్డిటి లబ్ధిదారులు

- కూటమి ప్రభుత్వ హామీ అమలు కాలేదంటున్న ప్రజా సంఘాలు
- ఆర్డిటిని రక్షించుకుంటామని ఆర్డిటి పరిరక్షణ కమిటీ ప్రతిజ్ఞ

ఆర్డిటి వ్యవస్థాపకులు పాదాలు విన్సెంట్ విగ్రహం వద్ద ఆందోళన కారులో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఎ లైసెన్సీ ఇప్పించే విషయంలో విఫలమవుతోందని ఆర్డిటి పరిరక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మరో పో లికేక పేరుతో జనాన్ని సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు త్వరలో ఆందోళనకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ని కలిసి ఆర్డిటి సమస్యను విన్నవించాలని ఆర్డిటి పరీక్షల కమిటీ నేతలు సన్నాహాల్లో ఉన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తగు రీతిలో స్పందించకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆర్డిటి పరిరక్షణ కమిటీ ప్రత్యేకంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆర్డిటి పరిరక్షణ కోసం కూటమి పెద్దలు మాట్లాడుతున్న మాటలను ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు విశ్వసించడం లేదు. గత ఆరు నెలలుగా చెప్పిన మాటలే చెబుతున్నారు గాని సమస్య మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నది. ఆర్డిటి పరిరక్షణ కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు జిల్లా ప్రజలు, అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు,సిద్ధంగా ఉన్నప్పటికీ,కొన్ని ప్రాంతాలలో దసరా పండుగను సైతం బహిష్కరించినా పండుగ పట్ల ప్రజలలో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయ కుండా,ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదనే సదుద్దేశంతో పండుగ తర్వాతనే ఉద్యమంలోకి వెళ్లాలని, అందులో భాగంగా సోమవారం నిర్వహించ తలపెట్టిన "కేంద్ర కార్యాలయాల ముట్టడి" కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ ఆ కార్యక్రమం స్థానంలో సోమవారం జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ ను కలసి ఆర్డిటీ పరిరక్షణ కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయాలని,ఆ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీలు పాల్గొనాలని ఆదివారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఇక్కడికి వచ్చి పేదలను అక్కున చేర్చుకున్న ఆర్డిటి వ్యవస్థాపకులు ఫెర్రర్ గారు ఫాదర్(తండ్రి) అయితే ఇక్కడే పుట్టి,ఇక్కడే పెరిగిన ప్రభుత్వ పెద్దలు ఆర్డిటిని నిలుపుకోలేక చతికిలపడి,దోషి (నేరస్తుడు)గా నిలబడ్డారని, దీనిని బట్టి ఎక్కడ పుట్టారు అన్నది ముఖ్యం కాదని,పుట్టిన తరువాత జన్మభూమికి ఏమి చేశారన్నదే ప్రధానం.అందుకే ఆర్డిటి పరిరక్షణ జరగకపోతే జిల్లా ప్రజలు ఏ త్యాగాలకైనా సిద్ధపడతారని నాయకులు హెచ్చరించారు. ఆర్డిటిని పరిరక్షణ కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని, పాలక ప్రభుత్వాల దిగివచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి పరిరక్షణ కమిటీ కన్వీనర్ సాకే హరి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రమణ, ఐఎఫ్టియు డి సురేష్,ఐ ఎం ఎం భాష,బహుజన యువసేన చంద్రా చర్ల హరి,దివ్యాంగుల హక్కుల పోరాట సమితి తరుపున హరినాథ్ రెడ్డి, లక్ష్మీదేవి,బేడ బుడగ జంగం అంజి, ఎంఆర్పిఎస్ చిన్న ఆంజనేయులు, బడికి రాజు, సామాజిక ఐక్యవేదిక శంకర,కుళ్ళాయప్ప, కళాకారులు ఎర్రి స్వామి, ఈశ్వర్,రామకృష్ణ, సూర్యనారాయణ,సంజీవ, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మన్‌కి బాత్ ప్రత్యక్ష వీక్షణలో అనంతలో మంత్రి సత్యకుమార్ యాదవ్

- మన్‌కిబాత్ ప్రతి భారతీయునికి ప్రేరణ అని వెల్లడించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

మన్‌కి బాత్ ప్రత్యక్ష వీక్షణలో ప్రధానమంత్రి కార్యక్రమంలో పాల్గొని వీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు

అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలతో, నాయకులతో, కార్యకర్తలతో, కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, షహీద్ భగత్‌సింగ్ త్యాగస్ఫూర్తి, లతా మంగేష్కర్ గాన మాధుర్యం, గాంధీజయంతి సందర్భంలో ఖాదీ ప్రోత్సాహం, మహిళా సాధికారత విజయాలు, సముద్రయానంలో యువ మహిళా సాహసాలు, స్వచ్ఛ భారత్ ఉద్యమం, అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవా భావం వంటి అంశాలను ప్రస్తావించారు. తరువాత మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ:.. మోదీ మన్‌కీ బాత్ ప్రతి భారతీయునికి ప్రేరణ. భగత్‌సింగ్ వంటి మహనీయుల త్యాగస్ఫూర్తి మనకు మార్గదర్శి. ఖాదీకి మద్దతు, మహిళా సాధికారత, యువత సాహసాలు, శుభ్రత ఇవన్నీ ఆచరణలో పెడితేనే దేశం శక్తివంతమవుతుంది. ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించడం నాకు గర్వకారణం అని తెలిపారు.

శాసనసభ స్పీకర్‌కు పిటీషన్లు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి నియోజకవర్గ సమస్యలపై శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిటీషన్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నార్పల మండల కేంద్రంలో కొత్తగా బస్టాండ్ ఏర్పాటు చేయాలని, నార్పల బుక్కరాయ సముద్రం మండల కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని కోరారు. శింగనమల మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని వినతి చేశారు. గండికోట, పుట్లూరు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా దాదాపు 35వేల ఎకరాలకు సాగునీరు, పుట్లూరు, యల్లనూరు మండలాల పరిధిలోని గ్రామ ప్రజలకు సాగునీరు అందుతుందన్నారు. శింగనమల మండల పరిధిలోని ఉల్లికల్లు, ఉల్లికంటి పల్లి గ్రామాల వరద ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఆర్థిక సాయం అందించాలని కోరారు. బుక్కరాయ సముద్రం మండలంలోని అనంత సాగర్, విజయనగర కాలనీ ప్రజలకు అనంతపురం నగర పాలక సంస్థ తరుపున తాగునీటి సరఫరా సౌకర్యం కల్పించాలని కోరారు. బుక్కరాయ సముద్రం మండలంలో పలు కాలనీలలో నివశిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, నియోజకవర్గ పరిధిలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణ పరిహారం మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతి చేసిన సమస్యలపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి పిటీషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

చిత్రావతి పై....వంతెన టార్గెట్ లోపు కంప్లీట్ కావాలి

-వేగవంతంగా నాణ్యతగా పూర్తి చేయాలి - దెబ్బతిన్న బూదిలి బ్రిడ్జిని తనిఖీ చేసిన ఇంజనీర్ ఇన్ చీఫ్ పి ఆర్ బుక్కే బాలు నాయక్

- మూడు నెలల పాటు మీరు నిర్లక్ష్యం చేశారు... ఇచ్చిన టార్గెట్ లోపు పూర్తి కావాలి

- నిధులకు కొరత లేదు... నిర్లక్ష్యం చేయకండి - బూదిలి వద్ద రూ. 8.52 కోట్ల తో హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు

వంతెనను పరిశీలిస్తున్న దృశ్యం

అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర అధికారి

గోరంట్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పీఎం జిఎస్ వై రూ.8 కోట్ల 52 లక్షలతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి మంజూరైన పొదిలి బ్రిడ్జి నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికే మూడు నెలలు కాలయాపన చేశారని వెంటనే ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులతో పాటు కాంట్రాక్టర్ ను అమరావతి ఇంజనీర్ ఇన్ చీఫ్ పిఆర్ అధికారి భుక్కే బాలు నాయక్ అధికారులను ఆదేశించారు,ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం బూదిలి బ్రిడ్జి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో పిఎంజి ఎస్ వై విధులతో 8 కోట్ల 52 లక్షలు మంజూరు చేయగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు, అయితే నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో ఆయన పరిశీలించి వెంటనే వేగవంతంగా పనులు ప్రారంభించాలని సూచించారు,. ఈ సందర్భంగా పనులు చేయడానికి నదిలో నీళ్లు ప్రవహిస్తున్నాయని చెక్ డాం కొంత తొలగించి పనులు చేస్తామని కాంట్రాక్టర్ కోరడంతో రైతులు వ్యతిరేకించారు, చెక్ డాం వల్ల నీళ్లు నిలబడి మా పంట పొలాలలో వేసిన బోర్లలో నీరు పుష్కలంగా రావడానికి అవకాశం ఉందని భూగర్భ జలాలు అడుగంటి పోకుండా మీరు నిలువ ఉండాల్సిన అవసరం ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ పిఆర్ అనంతపూర్ చిన్న సుబ్బరాయుడు, పుట్టపర్తి డివిజన్ ఈ శంకరయ్య, ఏ ఈ మల్లికార్జున, సబ్ డివిజనల్ పెనుగొండ అధికారి తిరుమలరెడ్డి, కాంట్రాక్టర్ ముడుమల రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ అంజి, టిడిపి నాయకులు ఈడిగ రవి, లక్ష్మీపతి, రామచంద్ర, విక్రం తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు...నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు అడ్రస్ కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే ఏపి అభివృద్ధి

- మీడియా సమావేశంలో తులసిరెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత తులసి రెడ్డి

కదిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని మాజీ రాజ్య సభ సభ్యులు, కా ంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కదిరి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త శానవాజ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డిమాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు, అరాచక, డ్రగ్స్, గంజాయి ప్రదేశ్‌గా మార్చి అధికారం కోల్పోయిందని విమర్శించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ పాలన మరింత అద్వానంగా తయారైందన్నారు. పెనం మీద నుంచి నిప్పుల పొయ్యిలోకి పడ్డట్టు తయారైందని ఎద్దేవా చేశారు. కూటమి ర్పభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 1.50లక్షల కోట్ల అప్పులు చేసి ఆల్ టైం రికార్డు సృష్టించి అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిందని ధ్వజమెత్తారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,480 కోట్ల అదనపు భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మ ండలానికి నాలుగు మద్యం షాపులు, 40 బెల్టు షాపులు అన్న విధంగా మద్యం పాలసీ తయారైందని విరుచుకు పడ్డారు. సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు ఆడబిడ్డ నిధి, ఎ స్సీ,ఎ స్టీ బిసి ముస్లిం మైనార్టీలకు 50ఏళ్లకే పెన్షన్ హామీలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక అరటి,చీని, మామిడి, టమోట, ఉల్లి తదితర పంటలకు గిట్టు బాటు ధర లేక మరోపక్క రసాయన ఎరువుల ధరలు విపరీతంగా పెరిగి యూరియా కొరత రైతులను వెంటాడుతోందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా ప్రతిభావంతులకు పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిం దన్నారు. కూటమి పాలనలో ఆరోగ్యశ్రీ, అనారోగ్యశ్రీగా తయారైందన్నారు. ఫీజ్ రీయెంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాల కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.6400కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నాయని, ఇప్పటి వరకు ప్రభుత్వం బకాయిలను విడుదల చేయలేదన్నారు. ఒకపక్క టిడిపి రెడ్ బుక్ అంటూ మరోపక్క వైకాపా నాయకులు డిజిటల్ బుక్ అంటూ రాష్ట్రాన్ని రావణకాష్ఠం చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ అన్ని విధ్ధాలా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అని తులసి రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి రోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వర కోదండ రామాలయాన్ని పునర్నిర్మిస్తాం

- ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారాత్సోవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - ఛైర్మన్‌గా అమిలినేని నరేంద్ర చౌదరి, 9మంది సభ్యుల ప్రమాణ స్వీకారం

- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు - కూటమి ప్రభుత్వం వచ్చాక.. రూ.4.50కోట్ల నిధులు వచ్చాయన్న ఎమ్మెల్యే

పట్టు వస్త్రాలు సమర్పించి, నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

అనంతపురం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన అనంతపురంలోని మొదటి రోడ్డులోని శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయాన్ని రూ.4.50కోట్లతో పునర్నిర్మిస్తామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన సతీమణి శ్రీలక్ష్మితో కలసి కాశీ విశ్వేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ నూతన ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరిని ఎంపిక చేశారు. మొత్తం 10 మంది సభ్యులతో కమిటీని ఎంపిక చేశారు. కాశీ విశ్వేశ్వర కోదండ రామస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులుగా దొండ్లగు రాజు, బోయ వెంకటరమణమ్మ, దేవరకొండ రత్నమ్మ, వనితా బాయ్, సోంపల్లి చరణ్ తేజ్, ఆదిశేషయ్య, రాధా, అనంత కుమారి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కిషోర్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం తర్వాత ఛైర్మన్ తో పాటు నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో ఆలయ కమిటీని ఘనంగా ఎంపిక చేసినట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఒక పండుగ వాతావరణంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగిందన్నారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుని అడిగిన వెంటనే రూ.4.50కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో 20శాతం దాతల సహకారం అవసరం ఉంటుందన్నారు. . రాష్ట్రంలో చర్చిలు, మసీదులకు కూడా పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ చైర్మెన్ జె ఎల్ మురళీధర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, డైరెక్టర్లు చల్లా లక్ష్మీప్రసాద్, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, జనసేన నాయకుడు జయరాం రెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్ జనబలం బాబా, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, టిడిపి నాయకులు సింగవరం రవి, రాయల్ మధు, దాడి శ్రీనివాస్ చౌదరి, నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, మణిరవి వాల్మీకి, దాడి మల్లికార్జున మహిళా నాయకురాలు వడ్డే భవాని, చరిత కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు వీడకుంటే ఉధృత పోరాటాలు 4 >>

వైకాపా పాలనలో...తిరుమలలో పరకామణి అక్రమాలపై గోడపత్రికలు విడుదల

గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

లేపాక్షి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుమల పరకామణిలో జరిగిన అక్రమాలపై మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నంది విగ్రహం ప్రాంగణంలో మహాపాపం గోడపత్రికలను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వున్న సమయంలో టిటిడి అధికారి పరకామణిలో 200 కోట్లు గోల్‌మాల్ చేశారన్నారు. ఈ విషయంపై టిటిడి అధికారులు ఆధారాలతో సహా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అయితే నాటి టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి కేవలం 100 కోట్లు మాత్రమే అక్రమాలు జరిగాయని పేర్కొంటూ ఆ డబ్బులు వెనక్కు కట్టించడం జరిగిందన్నారు. మిగిలిన 100 కోట్లు ఎక్కడికి వెళ్లాయని వారు ప్రశ్నించారు. మహా పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కూడా జగన్‌మోహన్‌రెడ్డి మిత్రబృందం వదల లేదన్నారు. అదేవిధంగా భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డులలో కూడా కల్తీ చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వారు విమర్శించారు. మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ తిరుమలలో వైకాపా కాలంలో అక్రమాలు జరిగినట్టు ఆ మహానంది విగ్రహంపై ప్రమాణం చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర్యప్రకాష్, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, చంద్రశేఖర్‌గౌడ్, గోవింద్, డిష్ మంజు, షేక్షావలి, శివశంకర్, అంగడి అంజి, ఎన్‌బికె మూర్తి, బ్యాంకు నాగరాజు, ఎన్ఆర్ నాగరాజు, ఆదినారాయణ, మూర్తి, జియా, టిడిపి మహిళా నాయకులు వెంకటలక్ష్మి, అరుణ, చెన్నమ్మ, మనీ, రుక్మిణి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి

ఫైనల్ కు చేరిన మడకశిర సింహగిరి జట్టు

మడకశిర టౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

క్రీడా కారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ నరసింహరాజా అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అభిమన్యు యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెస్సార్ జిటిఎస్ జిల్లా స్థాయి లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఆదివారం సెమీ ఫైనల్ 1 మ్యాచులో సింహగిరి మడకశిర మరియు ఫ్రెండ్స్ శ్రీ। జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ ను మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజా, తెదేపా పట్టణ కార్యదర్శి తిమ్మరాజు, అభిమన్యు యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నాగేంద్ర, సీనియర్ క్రికెట్ ఆటగాళ్లు డాక్టర్ రవి శంకర్, వేణుగోపాల్ లు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. తొలుత ఫ్రెండ్స్ శ్రీ। జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన సింహగిరి మడకశిర జట్టు 19.2ఓవర్లలో 154 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ శ్రీ। జట్టు 12 ఓవర్లలో 87 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మడకశిర సింహగిరి జట్టు బౌలర్ కార్తీక్ 5వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు ఎంపిక అయ్యాడు. దీంతో మడకశిర జట్టు ఫైనల్ కు చేరుకుంది.

మట్టిలో కలవకుండా ప్రాణదానం

గీతమ్మను అభినందిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

"మట్టిలో కలిసిపోయే అవయవాలు నలుగురికి ఉపయోగపడితే మరణించినా జీవించవచ్చు" అని అవయవదాన కమిటీ సభ్యులు చైతన్య గంగిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ కావడంతో అతని తల్లి గీతమ్మ, కుటుంబ సభ్యులు గొప్పమనసుతో అతని కళ్ళు, కాలేయం, కిడ్నీలు, గుండె, ఊపిరితిత్తులు దానం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తుమ్మలకుంట యువకులు, బంధువులు, హిందూపురం అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి రైతులు, యువకులు, బంధువులు హాజరై గీతమ్మ, నవీన్ కుటుంబాన్ని అభినందించారు. హాజరైన పలువురు తామూ అవయవదానం చేస్తామని ప్రమాణం చేయగా ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తినిచ్చింది. కమిటీ సభ్యులు అవయవదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జయంతి, తిప్పేస్వామి, గ్రామస్తులు రాకేష్, అక్కులప్ప, రాజు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

కమనీయంగా దసరా నవరాత్రి వేడుకలు

స్కందమాత అలంకరణలో యల్లమ్మ దేవి గాయత్రీ దేవిగా..

హిందూపురం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా హిందూపురంలోని అమ్మవారి ఆలయాల్లో ఘనంగా వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో ఏడవ రోజు రేణుక యల్లమ్మ స్కందమాత అలంకరణలో దర్శనమిచ్చారు. గాయత్రి మాత గాయత్రి దేవి అలంకరణ చేశారు. అదేవిధంగా దసరా సందర్భంగా ప్రత్యేకంగా పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన అమ్మవారి భారీ విగ్రహాల వద్ద విశేష పూజలు జరుగుతున్నాయి. అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వాసవి ధర్మశాల రోడ్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమ వద్ద ఆదివారం హోమాలను నిర్వహించారు.

మహాచండీదేవి అలంకరణలో రేణుక ఎల్లమ్మ దేవి

గోరంట్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని పులేరు రోడ్డులో గల నాగుల బావి పక్కన ఈడిగ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం 7 వ రోజు శ్రీ మహాచండీదేవి అలంకరణ లో ప్రత్యేకంగా అలంకరించి, ఈడిగ కులస్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను గౌడ సంఘం నాయకులు పంపిణీ చేశారు.

ఘనంగా గుర్రం జాషువా, భగత్ సింగ్‌ల జయంతి వేడుకలు

గుర్రం జాషువా భగత్ సింగ్ లకు నివాళులు అర్పిస్తున్న యూటిఎఫ్ నాయకులు

మడకశిర సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మడకశిర పట్టణం 4వ వార్డ్ లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు యూటి ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్.మాలింగప్ప, వై.జోగప్ప ఆధ్వర్యంలో గుర్రం జాషువా మరియు భగత్‌సింగ్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా యూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ జాషువా అణగారిన వర్గాలలో పుట్టి ఎన్నో అవమానాలను, చిత్కారాలను ఎదుర్కొని "గబ్బిలం" వంటి ఖండకావ్యం ద్వారా దళితుల హృదయ ఆవేదనను అద్భుతంగా ఆవిష్కరించడమే కాకుండా తనదైన శైలిలో ఫిరదౌసి, కాందీశీకుడు, ముంతాజ్ మహల్ వంటి కావ్యాల ద్వారా సమాజంలోని సామాజిక రుగ్మతలైన కుల వివక్షత, మతతత్వం, మహిళల హక్కుల అణిచివేత, కార్మిక కర్షక వర్గ దోపిడీ వంటి దాష్టికాలపై తుది శ్వాస వరకు కలం చే దాడి చేసిన గొప్ప సమత, మానవతావాది. కవి కోకిల, కవి విశారద, నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత గుర్రం జాషువా. అలాగే భగత్ సింగ్ నర నరాల్లో దేశభక్తిని ,అణువణువునా స్వాతంత్రం సాధించాలని తపన, పట్టు విడవని పోరాట పటిమ, పోరాటం అంటే ఇలాగే చేయాలని భారతీయులలో స్ఫూర్తి నింపిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల అధ్యక్షుడు టీ. మూడ్ల గిరియప్ప, కదురన్న, దేవరాజు ఈశ్వర్, రామాంజప్ప, సూర్య ప్రకాష్, నంజప్పలు పాల్గొన్నారు.

సామాజిక మార్పుకై సాహిత్యాన్ని ఆయుధంగా మార్చిన మహాకవి గుర్రం జాషువా

- బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ.

జయంతి వేడుకలలో మాట్లాడుతున్న బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ

పెనుకొండ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కుల వివక్షత లేని సమాజం కోసం, అణగారిన వర్గాల గళాన్ని కవిత్వంగా మలిచి తుది శ్వాస వరకు పోరాడిన మహనీయుడు గుర్రం జాషువా అని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ అన్నారు. పట్టణములు ఆదివారం ప్రముఖ కవి గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవాలు నిర్వహించి అందులో ఆయన మాట్లాడారు. ఆయన రచనలు కుల వివక్షత నిర్మూలనకు ఎంతో దోహదపడాయి అన్నారు కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, రాష్ట్రమైనార్టీ ఉపాధ్యక్షులు ఆంధ్రూస్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనంద్, లీగల్ టీం సభ్యులు నరేష్, శశికుమార ఈశ్వర్, ఆంజనేయులు రామకృష్ణ, శివ, ప్రవీణ్ లక్ష్మ నాయక్, తిరుపతయ్య నరసింహులు, ప్రవీణ్ లు పాల్గొన్నారు

కనకనపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

స్మార్ట్ కార్డుల పంపిణీ దృశ్యం

అమరాపురం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అమరాపురం మండల పరిధిలోని ఆలధపల్లి పంచాయతీ కనకనపల్లి గ్రామంలో కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మండల క్లస్టర్ కు కన్వీనర్ మంజు తారక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ టిడిపి నాయకులు రామకృష్ణ, డీలర్ తిప్పేస్వామి,మాజీ డీలర్ శివన్న, మాజీ వార్డ్ మెంబర్ తిప్పేస్వామి, రామచంద్ర, టిడిపి బిజెపి జనసేన కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తిలక్ మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులకు త్వరలోనే కృష్ణ జలాలు పరవళ్ళు తొక్కే సమయం ఆసన్నమైనదని వారు తెలిపారు. కృష్ణమ్మ పరవళ్ళు తొక్కితే నియోజకవర్గం సస్యశ్యామలం కావడం ఖాయమన్నారు. రైతులు ,ప్రజలు ,పసుపుదళం ఆనందోత్సవాలతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉంటారని వారు పేర్కొన్నారు.

రస్తావివాదంతో మొక్కలు తొలగింపు

సర్పంచు పొలంలో తొలగించిన కొబ్బరి మొక్కలు

తాడిమర్రి సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మోదుగులకుంట గ్రామ సమీపంలో ఆత్మకూరు సర్పంచ్ శెట్టిపల్లి వెంకటనారాయణ రెడ్డి సాగు చేస్తున్న పొలంలో 110, మొక్కలను ఆదివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు మోదుగులకుంట, మరువపల్లి, గ్రామాల సమీపంలో తనకున్న తొమ్మిది ఎకరాల పొలంలో రెండు రోజుల క్రితం యర్రచందనం 163, మహాగని360, కొబ్బరి మొక్కలు30, చీని మొక్కలను 1286 నాటారు. ఆదివారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లి చూడగా అందులో మహాగని 60, యర్రచందనం 30, చీని 20మొక్కలను పెరికి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రస్తావివాదంతో మరువపల్లి గ్రామానికి చెందిన యలమకూరి నారాయణరెడ్డి అనే వ్యక్తే మొక్కలు పెరికి వేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంలో మధ్యవర్తులు కలుగజేసుకొని మొక్కలు పెరికి వేసిన వారితోనే తిరిగి మొక్కలను నాటించడంతో వివాదం సద్దుమనిగింది.

మహిళ, బాలికలను వేధిస్తే కటకటాలే

- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

జిల్లా ఎస్.పి. సతీష్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మహిళలు, బాలికలపై అత్యాచారాలు వేధింపులకు పాల్పడితే కటకటాల పాలవు తారని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన మరసటి రోజు నుండే మహిళలపై నేరాలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో, ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ డివిజన్లోని అన్ని సర్కిల్ పోలీస్ , పోలీస్ స్టేషన్ల లలో ఇటువంటి నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకనుండి నేరాలకు స్వస్తి పలికి సత్ప్రవర్తనతో మెలగాలని పోలీస్ అధికారులు హెచ్చరించారు. జిల్లాలో ఈ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే అమ్మాయిల వెంటపడి వేధించడం, వారికి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. నిరంతరం అటువంటి నేరస్తుల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి, రౌడీ షీట్స్ ను ఓపెన్ చేయడంతో పాటు, కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఇక నుంచి నేరస్తులు, రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు రావాలని ఎస్పీ హెచ్చరించారు.

గొర్రెలపైకి దూసుకువచ్చిన కారు

- 13 జీవాలు మృతి, మరో 12 జీవాలకు తీవ్రగాయాలు

కారు ఢీ కొనడంతో మృతి చెందిన జీవాలు, తీవ్రంగా గాయపడిన జీవాలు

బత్తలపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని గంటాపురం క్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం రోడ్డు దాటుకుంటున్న గొర్రెలపైకి కారు దూసుకుపోవడంతో 13 జీవాలు అక్కడికక్కడే మృత్యువాత పడగా, మరో 12 జీవాలకు తీవ్రగాయాలయ్యాయి. గొర్రెల కాపరి తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గంటాపురం గ్రామానికి చెందిన భూమే అప్పస్వామి గొర్రెల మందను తీసుకుని మేపులకు తీసుకొని వచ్చాడు. మేపులు అనంతరం సాయంత్రం ఇంటి దారిపట్టాయి. గంటాపురం క్రాస్ వద్ద జీవాలను తీసుకొని రోడ్డు దాటుకుంటున్నారు. ఇంతలో అనంతపురం వైపు నుంచి కదిరి వైపు వెలుతున్న కారు వేగంగా వచ్చి గొర్రెల మందపైకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో 13 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 12 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ తన కారు ఆపకుండా వేగంగా వెళ్లిపోయింది. కారు నెంబర్ ప్లేట్ మాత్రం అక్కడే పడిపోయింది. గొర్రెల కాపరి గత ఆరు నెలలు క్రితం రైతులు వద్ద రూ.4లక్షలు అప్పులు చేసి జీవాలను కొనుగోలు చేసి మేపుతున్నట్లు తెలిపారు. ఇలా రోడ్డు ప్రమాదంలో జీవాలు మృత్యువాత పడడంతో దుఃఖసాగరంలో మునిగి పోయారు. ప్రమాద సమాచారం స్థానికులు పోలీసులకు అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను ఆరా తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా బత్తలపల్లి ప్రాంతీయ పశుసంవర్ధక శాఖ అధికారులు ఏడి శ్రీనివాసులు, వైద్యాధికారి గుర్నాథరెడ్డి ఆదేశాల మేరకు గోపాలమిత్ర సిబ్బంది ప్రమాదస్థలానికి చేరుకుని గాయపడిన గొర్రెలకు టీకాలు అందించారు.

మహేశ్వరి,మహాచండిదేవి అలంకరణలో దుర్గామాత

బత్తలపల్లి,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

దసరా మహోత్సవాల్లో భాగంగా ఏడవరోజైన ఆదివారం దుర్గామాత మహేశ్వరి, మహాచండిదేవి అలంకరణలో వేరువేరు చోట్ల భక్తులకు దర్శనమిచ్చారు.ఆదివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలో,ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన కొలువుదీరిన దుర్గామాత వివిధ రూపాల అలంకరణలో దర్శనమిచ్చారు.వేదపండితులు మంజునాథశర్మ అమ్మవారిని మహేశ్వరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయంకాలం వేళల్లో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు.పలువురు భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి అలంకరణకు పూజా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.దసరా ఉత్సవాలు సందర్భంగా మండల వ్యాప్తంగా అమ్మవారి దేవాలయాలు విద్యుత్ దీపాలతో వెలుగొందుతున్నాయి.బత్తలపల్లి కూడలి నుండి అమ్మవారి మండపం వరకు విద్యుత్ దీపకాంతులతో వెలుగొందుతున్నది.ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు జక్కంపూడి వెంకటేశ్వ రచౌదరి,జొన్నగడ్డల రంగానాయుడు,జాంపుల భాస్కర్,చల్లా ఓబుల నాయుడు,జాస్తి చిట్టి, వినయ్,ముల్లగూరు సతీష్, లక్ష్మణనాయుడు,ఈసీ చిట్టి,జాంపుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

మహాచండీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం గ్రామంలో చౌడేశ్వరి దేవి మహా చండీ దేవి అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ముందుగా అమ్మవారికి జలాభిషేకాలు నిర్వహించి, దసరా బ్రహ్మోత్సవాలు సందర్భంగా తొమ్మిది రోజులపాటు చౌడేశ్వరి దేవికి రోజు కొక ప్రత్యేక ఆభరణాలతో, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి, రోజు కొక్క రూపంలో చౌడేశ్వరి దేవి అమ్మవారు ప్రజలకు దర్శనం ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామంలోని దేవాంగ కులస్తులు గ్రామ ప్రజలు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనము అనంతరము భక్తులకు ఆలయ పూజారి బండారు చంద్రశేఖర్ పండ్లు, పుష్పాలు, తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి నైవేద్యాన్ని అందజేశారు. ప్రతిరోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఆలయంలో భక్తులచే భజనలు కీర్తనలు భక్తి పాటలు పాడుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు తెలియజేశారు.

పుట్టపర్తి ఏ ఎం సి గా శివ ప్రసాద్ ప్రమాణ స్వీకారానికి మంత్రి, నాదెండ్ల, ఎమ్మెల్యే ఆరని కి ఆహ్వానం

మంత్రి నాదెండ్ల మనోహంకు ఆహ్వానం అందిస్తున్న చైర్మన్ పూల శివప్రసాద్

కొత్తచెరువు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో జనసేన తరఫున పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు జనసేన మండల కన్వీనర్ పుట్టపర్తి,వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా పూల శివప్రసాద్ ఆదివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి దుస్సాలువ తో సత్కరించారు అనంతరం జనసేన పార్టీ తరపున పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు అక్టోబర్ 7వ తేదీ ఉదయం10 గంటలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పూల శివ ప్రసాద్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవానికి కూటమి నాయకులు తరలిరావాలని కోరారు..

ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు దసరా కానుకలు పంపిణీ

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పంచాయతీ కార్మికులకు బ్యాంకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని పారిశుద్ధ కార్మికులకు ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అందరికి వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ, సేవా సంస్థ అధ్యక్షులు ఎంఎస్ఎస్ సాధిక్ చేతులు మీదుగా 50 వేల రూపాయల విరాళాల బ్యాంకుచెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారందరూ దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ వారందరికీ ఎం ఎస్ సేవా సంస్థ తరపున రూ. 50 వేలు విరాళాలను బ్యాంకు చెక్కు రూపంలో అందించడం జరిగిందన్నారు. ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ద్వారా గ్రామంలో అనేక కార్యక్రమాలు నివసిస్తూ, పేద ప్రజలందరికీ అండగా ఉండటం జరుగుతుందని, అందులో భాగంగానే పంచాయతీ కార్మికులకు దసరా పండుగ కానుకను రూ. 50 వేలు బ్యాంకు చెక్కు రూపంలో అందించడం తో కార్మికులందరూ సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ గ్రామంలోని ప్రజలకు, దసరా కానుకలు, ఉగాది కానుకలు, రంజాన్ కానుకలను ప్రతి సంవత్సరం అందించడంజరుగుతుందని, సేవా సంస్థను ప్రజలకు సేవ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ సంక్షేమ పథకాలను ప్రజలందరికీఅందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి పంచాయతీ రాజ్ భాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వెంకట్రాముడు అక్కమ్మ జయమ్మ కాజా నాగమణి ఎంఎస్ఎస్ సేవా సభ్యులు పాల్గొన్నారు

ఆటో డ్రైవర్ కుటుంబానికి సహాయం

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

నిత్యవసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యసురభి చారి టబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మల మురళి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ కుటుం బానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందిం చారు. ట్రస్టు సభ్యులు మా తమ్ముడు కమలా కర్ వారి సతిమణి శ్రీమతి భాగ్యలక్ష్మి, వారి కుమార్తె చిరంజీవి తేజస్వి పుట్టిన రోజును పురస్కరించుకొని నగర శివారులో ఉన్నటువంటి ఆటో డ్రైవర్ శివ అనారోగ్య పరిస్థితి వల్ల వెన్నెముక ఆపరేషన్ జరిగినది అలాగే వారి భార్య ఈశ్వరి ప్రస్తుతము గర్భవతి గత 14 సంవత్సరములుగా వాళ్లకు పిల్లలు లేరు ఆమె పూర్తి విశ్రాంతి తీసుకోవాలి ఇలాంటి పరిస్థితుల్లో మన పుట్టినిల్లును ఆశ్రయించినారు, వారికి అండగా రెండు నెలలకు సరిపడా 33రకాల నిత్యవసరాలను అలాగే ఒక బియ్యం ప్యాకెట్ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే శివ అనారోగ్యానికి గురికావడంబాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారి కుటుంబానికి సహాయం అందించినందుకు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలనికోరారు.కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కవీన్ ఆదిత్య, ఎర్రి స్వామి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనే ఫెర్రర్ కాలనీలో గ్రామోత్సవం

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్ మండలంలోని చిన్నంపల్లి గ్రామపంచాయతీలో నిర్వ హించిన గ్రామోత్స వంలో గంగమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 41 రోజులు కావడంతో భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించ

ఘనంగా భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు

భగత్‌సింగ్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఘనంగా భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు అనంతపురం ఏ.ఐ.ఎస్.ఎఫ్-ఏ.ఐ.వై.ఎఫ్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో నగర ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న సర్దార్ భగత్‌సింగ్ విగ్రహం ప్రాంగణంలో ఆయన 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో విగ్రహానికి విద్యార్థి, యువ నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ...భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చూపిన త్యాగస్ఫూర్తి, ధైర్యసాహసాలు, విప్లవవాద ఆలోచనలు నేటి యువ తకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు. జిల్లా కార్యదర్శి కుల్లయ్య స్వామి మాట్లాడారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపా అధ్యక్షులు దేవేంద్ర, సహాయ కార్యదర్శులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

మహతి లలిత సంగీత పాట "శా" లలో సంగీత సత్సంగం

సంగీత సత్సంగం కార్యక్రమంలోని ఓ దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఆదివారం రెండవ రోడ్డులోని మహతి లలిత సంగీత పాట "శా" లలో సంగీత సత్సంగం జరిగింది. ఈ సందర్భంగా సూపర్ స్టార్ నటశేఖర కృష్ణ నటించిన చిత్రాలలోని పాటలు గాయనీ గాయకులందరూ పాడి అందరినీ అలరించారు. పాఠశాల అధినేత మహీధర్, ఎంపీ శ్రీనివాసులు, టీచర్ శ్రీనివాసులు, లంకా ప్రసాద్, నాగరాజు, ఈశ్వరయ్య, మాధవి, రమారెడ్డి, సావిత్రి, ఆశ, రాధ, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా ప్రొఫెసర్ కె.సుధాకర్ బాబు విచ్చేశారు.

ఆదరణ సేవా హోమ్ నందు నిత్యావసర వస్తువులు వితరణ

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి మహబూబ్ బాషా

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఈరోజు అనంతపురం టౌన్ చంద్రయాన్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులు మోచి చంద్రశేఖర్ గారు దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11 మంది పేద కుటుంబాలకు నిత్యవసర వస్తు సామాగ్రిని దసరా కానుకను ఆజాద్ నగర్ లోని ఆదరణ సేవా హోమ్ నందు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు అనంతపురం దిశా డి.ఎస్.పి మహబూబ్ బాషా గారు, అడ్వకేట్ ప్రణీత్ కుమార్ గారు, జమాతే ఇస్లామే హింద్ జనరల్ సెక్రెటరీ హాజీ పేర గారు, గరీబ్ క దర్ద్ జిలాన్ గారు, ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా గారు పాల్గొనడం జరిగినది. కుల మతాలకతీతంగా పేదవారికి నిత్యవసర వస్తు సామాగ్రిని అందించినందుకు గాను చంద్రయాన్ సేవా సమితి వ్యవస్థాపకులు చంద్రశేఖర్ గారిని అందరూ అభినందించడం జరిగినది.

బాబు మోసపూరిత హామీల పై రీకాలింగ్

చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తూన్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

చంద్రబాబు మేనిఫెస్టో రీకాలింగ్ సూపర్ సిక్స్ హామీల పై ప్రజల్లోకి వెళ్లిన వైఎస్సార్సీపీ ఇంటింటికీ చంద్రబాబు మోసం ప్రజలకు గుర్తుచేస్తున్న వైఎస్సార్సీపీ ఆదివారం వైకాపా మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు మోసాల పై ఇంటింటి చైతన్యయాత్ర నిర్వహించారు. శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పిలుపు మేరకు బుక్కరాయసముద్రం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తూ గుర్తుచేశారు. మరొక్క సారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైనారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్క పథకమైన అమలు చేయకపోవడంతో ప్రజల్లో అసంతృప్తితో ఉన్నారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పార్వతి, వైసీపీ నాయకులు పూల నారాయణస్వామి, ముత్యాలుశీనా, పెద్దకొండయ్య, పురు షోత్తం, చికెన్ నారాయణస్వామి, బిసి సెల్ మండల అధ్యక్షులు చెరుకూరి ఆదినారాయణ, మండల యూత్ కన్వీనర్ పూల రంగనాథ్, అన్నేరి ఆదినారాయణ, బుల్లే రాజా, ఎంపీటీసీ శిరీష, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు వడియంపేట అంజి, రోటరీపురం నాగ, నందినేని సత్తి, మాజీ డీలరు కుళ్ళాయప్ప, నాగ లింగా, రామచంద్రరెడ్డి, జయరామిరెడ్డి, పవన్ సాయి, పూల రవి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరైన రికార్డులు లేని వాహనాలకు ఫైన్ లు

- ఏడు వాహనాలపై కేసులు నమోదు, రూ.76,500 జరిమాన
- మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్

వాహనాలను తనిఖీలు చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్, సిబ్బంది

నంబులపూలకుంట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పలు వాహనాలను మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ ఆకస్మిక దాడులు నిర్వహించి చలానాలు వేశారు. సరైన రికార్డులు, లైసెన్స్ లేకుండా నడుపుతున్న ఏడు వాహనాలపై రూ.76, 500/ జరిమానా విధించారు. స్కూటర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి, కార్ డ్రైవర్ ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ ధరించాలని అలాగే రికార్డులు సకాలంలో టాక్సు రెన్యువల్ చేసుకోవాలని లేనిపక్షంలో వాహనాలు సీజ్ చేస్తామని వారు హెచ్చరించారు.

ఆర్డీటీ ఎఫ్‌సిఆర్‌ఏ సాధించడానికి ప్రజా పోరాటలు చేపడుతాం

- కేంద్ర కార్యాలయాల ముట్టడి వాయిదా వేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తాం : సాకే హరి

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అరిప్రస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పేద ప్రజలకు అనేక సేవలు చేస్తున్న ఆర్డీటీ ఎఫ్‌సిఆర్‌ఏ రిజిస్ట్రేషన్ కోసం ప్రజా పోరాటాలు చేస్తామని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహానికి ఆర్డీటి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులుర్పించారు. అనంతరం విలేకరులతో కమిటీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన మొదటి దశకములోనే పేదలకు సేవలు చేయడానికి మహారాష్ట్రలోని మన్మాడుకు 1952 లోనే ఫాదర్ విన్సెంట్ పెర్రర్ వచ్చారని ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు 1969లో రావడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 56 సంవత్సరాలుగా విపరీతంగా అన్ని రంగాల్లోనూ సేవలందించిన ఆర్డీటీని ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. ఇప్పటికే ఆర్డీటీ ఎఫ్‌సిఆర్‌ఏ రిజిస్ట్రేషన్ చేయాలని అఖిలపక్ష కమిటీ దశలవారీగా ఉద్యమాల్లో ఈనెల 29న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడికి పిలుపునిచ్చిందన్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ఇందివర్, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక కె.వి.రమణ, ఐఎఫ్‌టియు బి.సురేష్, ఐఎంఎం బాష, బహుజన యువసేన చంద్ర చర్ల హరి, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరి నాథ్ రెడ్డి, లక్ష్మిదేవి, బేడ బుడగ జంగం అంజి, ఎమ్మా ర్పీఎస్ చిన్న ఆంజనేయులు, బడికి రాజు, సామాజిక ఐక్యవేదిక శంకర కుళ్లాయప్ప, కళాకారులు ఎరి స్వామి, ఈశ్వర్, కమిటీ నాయకులు రామకృ ష్ణ, సూర్యనారా యణ, సంజీవ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ఆఫీసర్స్‌ను సమగ్ర శిక్ష ఏపిసి శైలజ బ్లాక్ మెయిల్ చేస్తే సహించేది లేదు

- మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అవుకు ఈశ్వరయ్య మాదిగ

మాట్లాడుతున్న అవుకు ఈశ్వరయ్య మాదిగ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

దళిత ఆఫీసర్స్‌ను సమగ్ర శిక్ష ఏపిసి శైలజ బ్లాక్ మెయిల్ చేస్తే సహించేది లేదని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అవుకు ఈశ్వరయ్య మాదిగ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవనంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి సమావేశమై అనంతపురం జిల్లాలో మండల విద్యాశాఖ అధికారి, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి సలహాదారుడైన డాక్టర్ హెచ్.రామచంద్రను అనంతపూర్ జిల్లా సమగ్ర శిక్ష అధికారి శైలజ తన యొక్క అధికారాన్ని, కులాన్ని అడ్డం పెట్టుకొని రిజర్వేషన్ వర్గాలు దళితుల పట్ల వివక్షత చూపిస్తూ, హేళన చేస్తూ నియంతగా వ్యవహరిస్తున్నారన్నారు. తాను చేసిన తప్పులను, ఆర్థిక నేరాలను ప్రశ్నిస్తున్నందుకు, హక్కులు అడుగుతున్నందుకు ప్రశ్నించకూడదు భయపెట్టాలనే దురాలోచనతో ఆర్‌జెడి రీజనల్ జాయింట్ డైరెక్టర్ మీద ఒత్తిడి తెచ్చి బ్లాక్ మెయిల్ చేస్తూ షోకాస్ నోటీసులు ఇప్పించి భయపెట్టే ప్రయత్నాన్ని విరమించు కోకపోతే సహించేది లేదని హెచ్చరించారు. ఇదేవిధంగా కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సమగ్ర శిక్షను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే రామతీర్థ, సాకే రామతీర్థ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూటూరు రామాంజనేయులు, చియ్యేడు నారాయణస్వామి, జిల్లా అధ్యక్షుడు నాగన్న శింగనమల నియోజకవర్గ ఇన్చార్జి నల్లప్ప, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

- ఆల్ మేవా సంఘం నేతల డిమాండ్

సమావేశంలో ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా) సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై.ఫక్రుద్దీన్ అధ్యక్షతన అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి పలు అంశాలపైచర్చించి తీర్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు షేక్షావలి మాట్లాడుతూ..గత 16 నెలలుగాఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెన్షనర్లు అనేకసమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న అన్నీ బకాయిలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పెన్షనర్ల కుటుంబాలకు తగిన విధంగా ఆర్థిక బకాయిలను మంజూరు చేసి ఆదుకోవాలని, పిఆర్‌సిడిఎ బకాయిలు వేల కోట్ల రూ పాయలు ఉద్యోగికి అందని ద్రాక్షగా మిగిలాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆల్ మేవా జిల్లా అధ్యక్షులు షేక్షావలి కార్యదర్శి ఫరూఖ్, నాయకులు ఫక్రుద్దీన్, అన్వర్, రసూల్ అష్రఫ్ అలీ, దౌలా, రఫీ మహబూబ్ బాషా, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక దృశ్యం

కూడేరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కూడేరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడేరులో కలిశారు. ముందుగా వారికి విద్యాబోధన నేర్పించిన గురువులకు గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అంటూ పాదాభివందనం చేశారు. అప్పటి ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పూల హారాలతో సత్కరించారు. 22 సంవత్సరాల తర్వాత అందరూ ఒక చోట కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన వృత్తిలో స్థిరపడినట్లు, కుటుంబం, పెళ్లి , పిల్లలుతో చాలా సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నట్లు మాట్లాడుకున్నారు.

పూర్వపు విద్యార్థుల దాతృత్వం.. ఇటీవల అరవకూరు గ్రామానికి చెందిన మిత్రుడు శివరాజ్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. అలాగే కమ్మూరు గ్రామానికి చెందిన తోటి విద్యార్థి భర్త చనిపోవడంతో ఆమెకు 20వేల ఆర్థిక సహాయం అందజేసి వారి దాతృత్వాన్ని చాటారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వపు ప్రధానోపాధ్యాయులు నబిరసూల్, ఉపాధ్యాయులు సౌభాగ్యమ్మ శ్రీనివాసులు చలమయ్య నాయుడు అలివేలమ్మ శివ శంకర్, రామాంజనేయులు మరియు 2003-04 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

బావి తరానికి మీ పిల్లలను ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దండి

ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న పూర్వపు విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికలోని ఓ దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 1993-94 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వపు ఉపాధ్యాయురాలు మనోహరి దేవి, నామ్‌దేవ్, జాపర్ వలి, పెద్దయ్య, ఆదినారాయణమ్మ, బంగారప్ప, విబి ఆదినారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని రామస్వామి దేవాలయం వద్ద నుంచి పూర్వపు విద్యార్థులు బాణా సంచాలు కాలుస్తూ బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం సరస్వతి విగ్రహానికి పూజలు నిర్వహించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. నేడు సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రు లు, వారి పిల్లలను బిటెక్, ఎంటెక్ అంటూ డబ్బులు సంపాదించే సాఫ్ట్‌వేర్‌వైపే కాకుండా సామాజిక సేవకు అవకాశం ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల వైపు ఉపాధ్యాయ వృత్తి, రెవెన్యూ శాంతి భద్రతలు కాపా డే పోలీసు ఉద్యోగాల వైపు వెళ్లేలా చూడాలన్నారు. భావి తరానికి కచ్చితంగా మీ పిల్లలను కూడా ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దాలని పేర్కొన్నారు. శింగనమలలో ఉద్యోగం చేయడానికి ప్రతి ఉద్యోగి సంతోషిస్తాడని గ్రామానికి ఒకవైపు చెరువు, మరో వైపు పచ్చని పైర్లు, ఇంకోవైపు మహిమాన్వితుడైన మునీశ్వరుడు తపస్సు చేసిన రుషిస్థం గమహాముని కొండతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. అనం తరం పూర్వ విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించి పాదాభివందనాలు చేశారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను పూర్వపు విద్యార్థులు గుర్తు చేసుకుని, సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన మాజీ సైనికులను సన్మానించిన సంఘం నేతలు

ఉపాధ్యాయ పోస్టులను పొందిన మాజీ సైనికులను సన్మానిస్తున్న సంఘం నేతలు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం తరపున అధ్యక్షులు కెప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో నూతనంగా ఉపాధ్యాయ పోస్టులను సాధించిన మాజీ సైనికులు పి.బి. రామాంజనేయులు, ఎం.విశ్వేశ్వర్ రెడ్డి, డి.విజయ శేఖర్‌రెడ్డిలను అనంతపురం పట్టణంలోని హెచ్ఎల్‌సి కాలనీలో గల మాజీ సైనికుల కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ షేకన్న మాట్లాడుతూ.. మాజీ సైనికులకు మీరు ప్రేరణగా నిలిచినందుకు మిమ్మల్ని చూసి ఇతర మాజీ సైనికులు కూడా ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేసుకుని విజయ సాధిం చగలరని జిల్లాలోని మాజీ సైనికులందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సంఘ ప్రధాన కార్యదర్శి పట్నం ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ.. దీక్ష పట్టుదల ఉంటే కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగాలను మాజీ సైనికులు సాధించవచ్చని నూతనంగా విజయం సాధించిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోవా లన్నారు. ముందు నుండే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న మాజీ సైనికుడు సార్జంట్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఎలా నా మెలగాలో మెలకువలను నూతన ఉపాధ్యాయులకు వివరించారు. కొత్తగా నియమితులను ఉపాధ్యా యులు మాట్లాడుతూ.. ఏకాగ్రతతో కష్టపడి చదివి ఏమైనా సాధిం చగలమని మాకు అర్థమైందని చెప్పడం జరిగింది. కాబట్టి రాబోయే కాలంలో మాజీ సైనికులు కష్టపడి ఉద్యోగాలు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ తిమ్మారెడ్డి, సిద్దన్న, నరసింహులు, బి.రవికుమార్, బిఏ హుస్సేన్, ఈశ్వరయ్య, కరణం కృష్ణ, మహబూబ్నగర్, నాగిరెడ్డి రంగారెడ్డి, ప్రతాపరెడ్డి, నాగరాజ్, ఖాజాముద్దీన్, వై.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి కృపతో అందరూ క్షేమంగా ఉండాలి

- టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ - పామిడిలో శ్రీ కన్యకాపరమేశ్వఈ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకుంటున్న గుమ్మనూరు ఈశ్వర్.

గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యసంఘం సభ్యులు.

శ్రీవారి గరుడ సేవ అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

పామిడి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

శ్రీమత్ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి కృపతో అందరూ క్షేమంగా ఉండాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆకాంక్షించారు. శ్రీ మత్కన్యకాపరమేశ్వరీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయానికి చేరుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు, అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని తెలిపారు. మనిషిని మనిషి గా గుర్తించి ఆపదలో ఆదుకున్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపును సాధిస్తామని ఈక్రమంలో సేవా దృక్పదంతో ముందుకెళ్తే నిరంతరం దేవుణి కృపమనపై ఉంటుందన్నారు. శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యసంఘం వారి విజ్ఞప్తి మేరకు సంఘానికి స్మశాన స్థలాన్ని మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్యసంఘం వారు గుమ్మనూరు ఈశ్వర్‌ను ఘనంగా సన్మానించారు.

శ్రీవారి గరుడ సేవ రూపంలో శ్రీ కన్యకాపరమేశ్వరీ : శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకారమేశ్వరి అమ్మవారు శ్రీవారి గరుడ సేవ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తి గేయాలను ఆలపించగా లక్ష్మయ్య భగవద్గీత గానం చేశారు. ఆర్యవైశ్యసంఘం మహిళా మండలి వారు విష్ణు సహస్ర నామ పారాయణం పాఠించారు. వాసవి మాతృమండలి ఆధ్వర్యంలో రాత్రి బాలలలో దైవభక్తి, దేశభక్తిని పెంపొందించేందకు విచిత వేశాదారణ పోటీలను నిర్వహించారు. శ్రీవారి గరుడ సేవ రూపంలో దర్శనమిచ్చిన శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న భక్తాదులు తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

రెవెన్యూ అధికారుల మాయాజాలం...

- నిబంధనలకు విరుద్ధంగా ఇరిగేషన్ భూముల్లో ఫొజిషన్ సర్టిఫికెట్లు - గొడవలకు సాక్షీభూతులుగా నిలుస్తున్న వైనం

గుమ్మానికి అడ్డంగా బండలు పాతిన దృశ్యం

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : రెవెన్యూ అధికారుల మాయాజాలాలు అన్నీ ఇన్నీ కావు....ఇరిగేష్ భూముల్లో సైతం పెత్తనం మాదే అన్నట్టు వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఫొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసి గొడవలకు సాక్షీభూతాలుగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ఓడిసి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 305లో 271 ఎకరాల విస్తీరణంలో ఇరిగేషన్ భూమి ఉంది. చెరువు పరీవాహక ప్రాంతంలో ప్రజలు వివిధ పనులు చేసుకుంటూ కొన్ని తరాలుగా జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ ఎవరికీ అధికారికంగా ఫొజిషన్ సర్టిఫికెట్టు, పట్టాలు కాని పొంది ఉండలేదు. అనుభవంలో ఉంటూ కాలం వెల్లదీస్తున్నారు. అయితే ఒ మహిళ రెవెన్యూ అధికారులను బతిమలాడో, బుజ్జగించో బురిడీ కొట్టించో 2014లో ఫొజిషన్ సర్టిఫికెట్ పొందింది. ఆమె ఇంటి పక్కనే ఉన్న కుంచపు మంగమ్మ అంజినప్పఅనే వృద్ధదంపతులు అమె కంటే ముందుగా ఎన్నో ఎళ్లగా నివాసం ఉన్నట్లు స్థానికులు స్పష్టంగా తెలియచేస్తున్నా, ఇవేవి పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు నాకు 0.02 సెంట్లు పట్టాఇచ్చారు ఈ స్థలం నాదే అంటూ రోజూ నానా భూతులు తిడుతూ తిట్లపురాణం లంగిస్తూ శివాలెత్తి పోతోంది. ఏకంగా వృద్ధదంపతల ఇళ్ల ముందర బండలు పాతి ఇంట్లోకి వెళ్లకుండా బంధుగణంతో వచ్చి గొడవకు దిగుతున్నట్లు వృద్ధులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఇల్లు కాళీ చేసి వెళతే సరి లేదంటే ఇక్కడే పాతిపెడతాం అంటూ హెచ్చరికలు చేస్తున్నారని వృద్ధులు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే..రెవెన్యూ అధికారులు కార్యాలయంలో కూర్చోని కాసులకు కక్కుర్తిపడి నిబంధనలకు తిలోదకాలుఇచ్చి లోకేషన్‌లోకి వెళ్లకుండా, భూమి స్వభావం పరిశీలించకుండా, అడ్డగోలుగా ఫొజిషన్ సర్టిఫికెట్ జారీ చేయడం వల్లే సదరు మహిళ రెచ్చిపోయి వృద్ధులను నానా ఇబ్బందు లకు గురిచేస్తోందని రెవెన్యూ అధికారుల తీరుపై ప్రజలు విమర్శలు చేస్తున్నా రు. గొడవలకు కారణమైన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ తమకేమి సంబంధంలేని ఇది ఇరిగేషన్ ల్యాండ్ అంటూ చేతులు దులుపుకుంటున్నారు. ఇరిగేషన్ ల్యాండ్‌లో అడ్డగోలుగా ఫొజిషన్ సిర్టిఫికెట్ మంజూరు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఫొజిషన్ సర్టిఫికెట్‌ను రద్దుపరచి తమకు నాయ్యం చేయాలని వృద్ధదంపతులు వేడుకుంటున్నారు. ఈ విషయమై ప్రభాతవార్త విలేకరి తహశీల్దార్‌ను వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నం చేయగా తహశీల్దార్ అందుబాటులోకి రాలేదు.

సమసమాజ స్థాపనే జాషువా ఆశయం

- వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో జాషువా జయంతి సభలో వక్తలు వెల్లడి

గుర్ర

04ATP28_04ATP28.qxd 28-09-2025 PM 11:24 Page 1

బ్రహ్మకుమారీల కార్యక్రమాలు ప్రతి ప్రాంతంలో ఉండాలి : ఎమ్మెల్యే పరిటాల సునీత

- రామగిరిలో ఈశ్వరీయ విద్యాలయం ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు
- వారి దైవచింతన, సేవా కార్యక్రమాలు ఆదర్శంగా ఉంటాయన్న ఎమ్మెల్యే

రామగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బ్రహ్మకుమారీల కార్యక్రమాలు.. అన్ని ప్రాంతాల్లో ఉండాలని రాష్ట్ర మంత్రి ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. రామగిరి మండలకేంద్రంలో ఆదివారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యాలయానికి ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. రాజయోగిని బ్రహ్మకుమారి సుగంధ సిస్టర్, కమల సిస్టర్, హేమలత సిస్టర్ లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆలయాన్ని పరిశీలించి.. అక్కడ నిర్వహించే కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ధ్యానం, ఆధ్యాత్మిక బోధనలు, సామాజిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ఆహార నియమాలు, బ్రహ్మచర్యం, ఆత్మ శుద్ధి వంటి కార్యక్రమాలు సమాజంలో ఉన్నత జీవనానికి దోహదపడుతాయని

ఈశ్వరీయ విద్యాలయం ప్రారంభ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పరిటాల సునీత

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఎంతో మందిని బ్రహ్మకుమారీల కార్యక్రమాలు ఆకర్షిస్తున్నాయన్నారు. రాజయోగ ధ్యానం ద్వారా వ్యక్తిగత వికాసం, సామాజిక శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని ప్రాంతాల్లో ఉండాలని ఆకాంక్షించారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరారెడ్డికి గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

శాసనసభ సమావేశాల్లో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రశ్నోత్తరాల సమయంలో పలు అంశాలను గురించి ప్రస్తావించిన పుట్టపర్తి శాసనసభ్యురాలు సింధూర రెడ్డిని, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిని సన్మానించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. గ్రంథాలయాలు మనుగడ సాగించడం కష్టతరమైన సందర్భంలో మీలాంటి వారు శాసన సభలో మాట్లాడటం ఆనందం కలిగిందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రంథాలయ పన్నులు సకాలంలో కడితే సమస్యలు ఉండవని అలాగే ఉద్యోగులకు 010 పద్దు నుండి జీతాలు ప్రభుత్వం చెల్లించినట్లైతే పంచాయితీలు, మున్సిపాలిటీల నుండి వచ్చే సేస్సు ద్వారా గ్రంథాలయాలు అభివృద్ధి సాధ్యమైతుందని ఆదిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొనే విదంగా తమవంతు ప్రయత్నాలు చేయాలని ఉద్యోగ సంఘం నాయకులు శాసన సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం, కమ్మన్న, ప్రతాపరెడ్డి, శ్రీనివాసులు, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, బొజ్జేనాయక్,గోవిందు, ఖాజా మొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మాజీ మంత్రిని సన్మానిస్తున్న గ్రంథాలయ సంస్థ సిబ్బంది

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు భరోసా కల్పించేందుకే 'డిజిటల్ బుక్'

- రెడ్ బుక్ రాజ్యాంగం నుండి పార్టీ శ్రేణులు, ప్రజలను కాపాడుకోవడమే లక్ష్యం - చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలక సాగిస్తోంది - అసెంబ్లీలో బాలకృష్ణ, టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేల తీరు జుగుప్సాకరం
- వైఎస్సార్‌సీపీ పీఏసీ మెంబర్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి -తన క్యాంపు కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్ ఆవిష్కరణ

ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ శ్రేణులతోపాటు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు, కష్టాలు పడుతున్న ప్రజలను కాపాడుకునేందుకు పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ యాప్‌ను ఆవిష్కరించారని వైఎస్సార్‌సీపీ పీఏసీ మెంబర్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. రాబోయే జగన్ 2.0 ప్రభుత్వంలో ప్రతి అన్యాయానికి న్యాయబద్ధమైన సమాధానం ఉంటుందన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కాపాడుకోవడానికే డిజిటల్ బుక్‌ను అధినేత ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్రంలో నేడు రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అరాచక పాలన కొనసాగుతోందని పార్టీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని పోలీసుల ద్వారా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎటుచూసినా అక్రమ నిర్బంధాలు, అరెస్టులు కొనసాగుతున్నాయని సామాజిక మాధ్యమంలో ఎవరైనా కామెంట్లు పెడితే వారి స్వేచ్ఛకు భంగం కలిగేలా అక్రమ కేసులతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి మీడియా స్వేచ్ఛను కూడా హరించే స్థాయిలో దుర్మార్గపు పాలన సాగుతోందని మండిపడ్డారు. వీటిపై హైకోర్టు అనేకసార్లు చివాట్లు పెట్టినా కూటమి ప్రభుత్వం లో మార్పు లేదన్నారు. పోలీసుల తీరుపై కూడా హైకోర్టు స్వయంగా ఒక కేసును సీపీఐకు అప్పగించడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. అసెంబ్లీ లో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మాజీ సీఎం వై. ఎస్.జగన్మో హన్‌రెడ్డి పట్ల చేసిన వ్యాఖ్యలు అభ్యంతర కరమని ఖండించారు. గతంలో సినీ హీరో చిరంజీవి అప్పటి సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వద్దకు వచ్చి తెలుగు సినిమా ఇండస్ట్రీ సమస్యలను వివరించి ఎంతో హుందాగా వ్యవహరించారని దానిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. దౌర్జన్యాల వల్ల కష్టపడిన, నష్ట పోయిన బాధితులు తమకు జరిగిన అన్యాయాని డిజిటల్ బుక్‌లో పేరొ ్కంటే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పిర్యాదులని ్నంటినీ కచ్చితంగా విచారణ జరిపి అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టే చర్యలు ఉంటాయని అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఆధునిక యుగకర్త గుర్రం జాషువా

- ఆర్ట్స్ కాలేజీ వద్ద గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో వేడుకలు

అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

మహాకవి గుర్రం జాషువా అసమానతలు లేని సమ సమాజాన్ని కలలు కన్న గొప్ప మానవతావాద కవి జాషువా తన రచనల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసిన ఆధునిక యుగకర్త అని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా కవి గుర్రం జాషువా గారి 130వ జయంతి కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటుకి ఎదురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా గారి విగ్రహానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.."గబ్బిలం" ," పిరదౌసి " , " ముంతాజ్ మహల్ " క్రీస్తు చరిత్ర, శివాజీ గిజిగాడు వంటి ఖండ కావ్యాల ద్వారా సమాజాన్ని అభ్యుదయం వైపు నడిపించిన గొప్ప సాహితీవేత్త గుర్రం జాషువా, సమాజంలో ఉన్న పీడన అణచివేత కుల వివక్ష పై తిరుగుబాటు చేసి సమ సమాజం నిర్మాణం కోసం సాహిత్యాన్ని సృష్టించిన కలం యోధుడు జాషువా అని మహిళల అభ్యున్నతి కోసం మహిళా సమానత్వం కోసం " అనాథ" " ముషాపరులు" వంటి కావ్యాల ద్వారా స్త్రీ చైతన్యాన్ని కోరుకున్న మహాకవి గుర్రం జాషువా అని ప్రసంగించారు. జాషువా సాహిత్య పీఠం అనంతపురంలో ఏర్పాటు చేసి 30 సంవత్సరాల నుండి నిరంతరంగా శ్రమిస్తున్న హెచ్ నాగలింగయ్యను అలాగే డాక్టర్ నానీల నాగేంద్ర ను సత్య కుమార్ యాదవ్ గారు ప్రశంసించారు.

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ వసీం అహ్మద్ మాట్లాడుతూ.. జాషువా సాహిత్యం, వ్యక్తిత్వం రెండూ గొప్పగా ఉంటాయని ఈ తరానికి అవసరమైన కవి జాషువా అని కొనియాడారు. కార్యక్రమంలో జాషువా సాహిత్య పీఠం కార్యనిర్వహకులు హెచ్ నాగలింగయ్య, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్టర్ ఆచార్య కె.సుధాకర్ బాబు, ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రంగస్వామి, బిజెపి నాయకులు లలిత్ కుమార్, లలిత కళా పరిషత్ మాజీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, గంగిరెడ్డి గారి అశ్వర్థరెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాకే హరి, టీవీ రెడ్డి, డాక్టర్ జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్ అహ్మద్, తోట నాగ రాజు, డి. కృష్ణమూర్తి, మిద్దె మురళీకృష్ణ, చెట్ల ప్రవీణ్, హరీష్ శంకర్ కుళ్లాయప్ప వివిధ సాహిత్య సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరై జాషువాకి ఘనంగా నివాళులర్పించారు.

గుర్రం జాషువా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

అర్వీలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు దసరా కానుక

దగ్గుపాటి శ్రీలక్ష్మి చేతుల మీదుగా చీరల పంపిణీ..
ఆర్వీలకు పీఎం సూర్య ఘర్ పై అవగాహన కార్యక్రమం

అనంతపురం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మహిళా సంఘాలను నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్వీలకు, తోబుట్టువులుగా భావిస్తూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు దసరా కానుకగా చీరలు పంపిణీ చేశారు. ఆదివారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, అర్బన్ నియోజకవర్గంలోని ఆర్వీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకంకి సంబంధించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సోలార్ పవర్ ఉండాలన్నదే... ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ పథకం కింద ఇంటిపై సోలార్ యూనిట్లు ఏర్పాట్లకు పెద్ద ఎత్తున సబ్సిడీ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. వెయ్యి నుంచి 3వేల కిలో వాట్ల సామర్థం ఉన్న వాటిని ఏర్పాటు చేసుకునే వీలుంటుందన్నారు. ఇది గృహ వియోగదారులు ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే దాదాపు 15ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చన్నారు. 3కిలో వాట్ల సామర్థం ఉన్నది తీసుకుంటే.. ప్రభుత్వానికి విద్యుత్ అమ్మవచ్చన్నారు. ఈ పథకంపై ఆర్వీలు మహిళా సంఘాల ద్వారా దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. డ్వాక్రా మహిళల గురించి అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. ఆర్వీలు, మెప్మా పనితీరు పై ఆయన హర్షం వ్యక్తం చేశారన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని.. లక్షమంది మహిళా ఎంటర్ ప్రెన్యూర్లు రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 3వేల మందికి తగ్గకుండా ఎంటర్ ప్రెన్యూర్లు రావాలని.. ఇందుకు అవసరమైన సహకారం తమ వైపు నుంచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆర్వీలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి దసరా కానుకగా చీరలు, పసుపు, కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్వీలు ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు భవాని, కాటమయ్య, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మి ప్రసాద్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ రాజారావు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్వీలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఏ దగ్గుపాటి దంపతులు

అనంతలో కొనసాగుతున్న శ్రీ భాగవత సప్తాహ కార్యక్రమం

- వరదాంజనేయ స్వామి ఆలయంలో నేటితో పూర్తి

శ్రీ వరధాంజినేయస్వామి ఆలయంలో భాగవతాన్ని చదువుతున్న భక్తులు

టార్చ్‌లైట్ వేసి పుఉస్తకం చదివేందుకు సహకరిస్తున్న భక్తులు

హాజరైన భక్తులు

సెప్టెంబర్ 28 ప్రభాతవార్త అనంతపురం కల్చరల్,

అనంతపురం నగరంలోని కోర్టు రోడ్డులో గల శ్రీ వరధాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ భాగవత సప్తాహ కార్యక్రమం కొనసాగుతోంది. శ్రీ వరదాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ప్రారంభమై 29వ తేదీన పూర్తి కానుంది. శ్రీ భాగవత పఠన శ్రవణ యజ్ఞం కార్యక్రమం శ్రీ తిక్కయ్య స్వామి భాగవత భక్త సమాజం, నార్పల శాఖ ఆధ్వర్యంలో శ్రీ వరద ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సహకారంతో జరుగుతున్న శ్రీ భాగవత సప్తాహ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తులు పోటీలు పడుతూ భాగవతాన్ని చదివేందుకు యత్నించడం కనిపించింది. శ్రీ భాగవతాన్ని చదివే విషయంలో గానీ, వినేందుకు వచ్చిన వారిలో గాని ఎక్కువ మంది వృద్ధులే ఉండడం గమనార్హం. భాగవతాన్ని చదివే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే సెల్ ఫోన్లతో లైట్లు వేసి భాగవత పట్టణం ఆగకుండా వృద్ధ భక్తులు ప్రయత్నం చేయడం కనిపించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భోజన సదుపాయము, పల హారాలను శ్రీ వరద ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ వారు సమకూర్చారు. కాగా ఎక్కువ వసేపు టీవీల ముందు, పల్లెల్లో అరుపులపై కూర్చునే బదులు ఎంతో పవిత్రమైన శ్రీ భాగవతం పుస్తకాన్ని చదివే కార్యక్రమంలో గాని, వినడానికి గాని ఎక్కువ ఉంది హాజరైతే బాగుంటుందని వృద్ధ భక్తులు అభిప్రాయపడ్డారు. యువతీ యువకులు కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటే నైతిక విలువలు ఇంకా తిరుగుతాయని కొందరు అభిప్రాయపడ్డారు.

అక్టోబర్ 6 నుంచి కూరగాయనిపల్లిలో శ్రీ భాగవత సప్తాహ కార్యక్రమం : నార్పల మండలం కూరగాయనిపల్లిలోని శ్రీ నరసింహానంద స్వామి ఆశ్రమంలో అక్టోబర్ ఆరో తేదీ నుంచి పదో తేదీ వరకు శ్రీ భాగవత సప్తాహ కార్యక్రమం జరుగుతుందని నిర్వాకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఐదు గంటల నుంచి ఆరు గంటల వరకు గీతా పారాయణం, ఉదయం ఏడు గంటల నుంచి భాగవత పారాయణం, సాయంత్రం ఉపన్యాసాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల కోసం 9490801068, 9052237304, 7993154852 అని నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

డీజెడ్‌బిఐ కామ్ వెబ్సైట్ ప్రారంభించిన ఆరోగ్య, కుటుంభ సంక్షేమ శాఖ, ఆయుష్ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయుష్ వైద్యశాల కోసం రూపొందించిన డీజెడ్‌బిఐ.కామ్ వెబ్సైట్‌ను రాష్ట్రఆరోగ్య, కుటుంభ సంక్షేమ శాఖ, ఆయుష్‌శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం స్థానిక గెస్ట్ హౌస్‌లో ప్రారంభించారు. డిజెడ్‌బిఐ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు అనే ఒక స్టార్ట్ అప్ కంపెనీ ఆయుష్ వైద్యులను ప్రపంచ నలుమూలల ఉన్న ఎవరైనా స్వస్థత, ఆయుష్ చికిత్సలను (ఆయుర్వేద, యోగ నాచురోపతి, యునాని, సిద్ధ హోమియోపతి) కోరుకునే వారికోసం వైద్యులచే వైద్యసేవల కొరకు తయారు చేయబడిన ఒక ఆన్ లైన్ వేదిక ద్వారా ఆయుష్ వైద్యులను, హాస్పిటల్స్‌ను క్లినిక్‌లను, వైద్య వృత్తిలో ఉన్న ఇతర నిపుణులను, ఫార్మసీలను, ల్యాబ్‌లను, స్వస్తియన్‌లను (ఆరోగ్యం పొందాలని కోరుకునే వారు) వీరందరినీ ఒక ఏకీకృత వేదిక ద్వారా అనుసంధించటం ద్వారా ఇంటివద్దకె వైద్యము, ఆన్ లైన్ ద్వారా వైద్యులను సంప్రదించటం, వైద్యులు వీడియో కన్సల్టేషన్ ద్వారా స్వస్తియన్లకు (రోగుల కు) చికిత్సలను అందుబాటులోకి తేవడం, అంతేకాక భారత్ దేశంలోని ఏమూలకైనా కొరియర్ ద్వారా నేరుగా మందులు పంపించే వెసలు బాటు ఇలాంటి అనేక సౌకర్యాలతో సంప్రాదాయా ఆయుష్ వైద్య వెబ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డిఐజెడ్‌బిఐ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ దాకవరపు సురేష్ మాట్లాడుతూ..మా సంస్థ తమ సభ్యులకు ఒక సంవత్సరం పాటు పూర్తిగా ఉచితంగా సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అందించటం ద్వారా సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ పద్ధతులను శక్తివంతం చేస్తామన్నారు. వైద్యులు సేవలందించే క్రమంలో మా సాంకేతికత ద్వారా వారి శ్రమని తగ్గించి మెరుగైన వైద్యం అందించటానికి తోడ్పాటు అందిస్తామన్నారు. అంతరాలను తగ్గించడం, నమ్మకాన్ని పెంపొందించడం, సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యం అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డిఐజడ్‌బిఐ హెల్త్ వెల్నెస్ హెడ్ డా. రజిత యాదవ్ వీరబోయిని కో ఫౌండర్, డిజబీఐ నతురయి హెల్త్ వెల్నెస్ హాస్పిటల్ బెంగళూరు, డాక్టర్ నాగేశ్వర రావు వీరబోయిని చైర్మన్ గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ అనంతపురము, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెబ్ సైట్ ప్రారంభించిన అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి సన్మానిస్తున్న దృశ్యాలు

జెషాప్ క్రికెట్ టోర్నీ బ్రౌచర్‌ను ఆవిష్కరించిన మంత్రి, ప్రభుత్వ విప్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

జర్నలిస్టు స్పోర్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జెషాప్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ బ్రౌచర్‌ను ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వేరువేరుగా ఆవిష్కరించారు. అనంతరం క్రీడా మైదానంలో అక్టోబర్ 5 నుంచి 8 వరకు రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ జెషాప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 16 జట్లు టోర్నీకి హాజరై నాలుగు రోజులపాటు క్రికెట్ మ్యాచ్‌లలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి జర్నలిస్టులను ఒక వేదిక ద్వారా నాలుగు రోజులపాటు క్రికెట్ టోర్నీ జెషాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెషాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు రేపటి రామాంజినేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జగదీష్, జిల్లా అధ్యక్షులు రవి, జిల్లా ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

జెషాప్ బ్రౌచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

కార్మిక వ్యతిరేక విధానాలు వీడకుంటే ఉధృత పోరాటాలు

విద్యుత్ ప్రయివేటీకరణ సంస్కరణలుఉపసంహరించాల్సిందే సిఐటియు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ఉధృత పోరాటాలు చేయనున్నట్లు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. రెండు రోజుల పాటు అనంత పురం నగరంలో నిర్వహించిన సిఐటియు 11వ అనంతపురం జిల్లా మహాసభలు ఆదివారం ముగిశాయి. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి అధ్యక్షతన నిర్వహించిన రెండోవ రోజు మహాసభలకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఆఫీస్ బేరర్స్ హాజరయ్యారు. మహాసభలకు మద్దతుగా ఐద్వా రాష్ట్ర కోశాది.కారి వి.సావిత్రి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి హాజరయ్యారు. ఎంతో ్చైతన్యవంతంగా ఉత్సాహంగా సాగిన మహాసభల్లో ఆయా రంగాల కార్మికుల సమస్యలను ప్రాంతాల వారీగా ప్రతినిధులు మహాసభలో ప్రవేశపెట్టి చర్చించారు. కార్మికుల సమస్యలు, హక్కులు, వేధింపులు, తొలగింపులు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై కార్మిక రంగాల వారీగా తీర్మానాలు ప్రవేశపెట్టగా 15 తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 13 గంటలు పని విధానానికి అసెంబ్లీలో తీర్మానించడం, మహిళలు రాత్రిపూట డ్యూటీ చేయమనడాన్ని వ్యతిరేకించారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇస్తూ రెగ్యులర్ చేయాలని తీర్మానించారు. అనంతపురం జిల్లాకు కల్పవృక్షంగా ఉన్న ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను రెన్యువల్ చేసి కొనసాగించాలని వీటి కోసం కార్మికులందరూ పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపి, రెగ్యులర్ చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ నిర్ణయం ఉపసంహరించి తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని మహిళలపై దాడులు అఘాయిత్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆటో కార్మికులపై వేధింపులు పెనాల్టీలు, ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పని చేస్తున్న డ్రైవర్లపై విధించిన పెనాల్టీలు కేంద్ర ప్రభుత్వం చేసిన 21 జ